DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం 09-04-2026

## గోదావరిఖనిలో 50 పడకల క్రిటికల్ కేర్ ఆసుపత్రి ప్రారంభం

- ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
- రాష్ట్ర ప్రభుత్వ వైద్య రంగంలో మరో ముందడుగు
- అత్యవసర చికిత్సలకు కీలకంగా మారనున్న నూతన ఆసుపత్రి



7



# ఆహ్లాదకరంగా మారనున్న కర్రెగుట్టలు...!

### రోడ్డుసౌకర్యం ఉంది, పర్యాటకుల సంద ర్శన..



తెలంగాణా- చత్తీష్ సరిహద్దు సరిహద్దు అటవీ ప్రాంతమైన కర్రెగుట్టల ఏరీయాను ఆహల్లాదకరంగా చేసేందుకు ఆటవీశాఖ చర్యలు చేపడుతున్నారు.. ఈప్రాంతంలో ఎత్తైనగుట్టలు.. కొండలు,,వాగులు సెలయెరు లు.. ఉన్నాయి కర్రెగుట్టల ప్రాంతాన్ని రాష్ట డి జి తో పాటు ఆటవీశాఖ పి సి సి ఎఫ్ ఒ సువర్ణ సందర్సించారు ఆ ఏరియను పరశీలించారు. ఎంతో అంద్భుతంగా ఉంది, ఈగుట్టలప్రాంతంలో ఎంతో అనువైన ప్రదేశాలు మనుషులు ఎల్లకాలం నివశించె విధంగా ఉన్నా యి అందువల్లనేమావొయిస్టులు చాలా ఏండ్లుగా షల్టర్ జోన్ గాఎంచుకున్నారు.అందుకే కర్రెగుట్టలను వదిలిపెట్టలేక పోయారు.

8

- వాచ్ టవర్ నిర్మాణం పనులు జరుగుతున్నవి...
- మంచి అనువైన ప్రదేశాలు ఉన్నవి అందుకె పనులు..
- కర్రెగుట్టల్లొ లోయలు, వాగులు సెలయెరులు..
- పక్కనె బోగత జలపాతం చూడ తగిన ప్రదేశం..
- రాష్ట అటవీశాఖ పిసిసి ఎఫ్ ఒ సువర్ణ వెల్లడి,,,
- డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ ఆద్వర్యంలో సందర్శన

ఏటూరునాగారం క్రైం డి డి 9 వార్త ఏప్రిల్ 08

## నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం

### ఐఎఫ్టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ ల ప్రతిజ్ఞ



5




## అభివృద్ధి సమన్వయ కమిటీ (దిశ) సమావేశం..

- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు మరియు పురోగతి పై సమగ్ర సమీక్ష..

9

## అర్ధరాత్రి అక్రమంగా కూల్చివేతలకు అడ్డాగా రామగుండం...

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే ప్రజలు తిరగబడతారు...
- ప్రజలకు అండగా బిఆర్ఎస్ నిలుస్తుంది..
- గుర్తుతెలియని వ్యక్తులచే కూల్చివేతలు చేస్తే తరిమికొట్టండి..

9



# ఇసుక రీచుల్లో రౌడీ రాజ్యం...!

- గుత్తేదారుల దౌర్జన్య కాండ.
- అక్రమ వసూళ్లకు కేరాఫ్ గా స్టాక్ యార్డులు
- వసూళ్లను అడ్డుకుంటే దాడులే
- దిక్కున్న కాడ చెప్పుకోవాలంటూ బింకాలు
- బరి తెగిస్తున్న స్టాక్ యార్డ్ కాంట్రాక్టర్లు
- చోద్యం చూస్తున్న టిజి ఎండిసి అధికారులు.
- ఫిర్యాదులు అందిన స్పందించని ఖాకీలు



**భూపాలపల్లి ఏప్రిల్ 8 ( డిడి 9 వార్త )**

పిల్లి గుడ్డిది అయితే ఎలుక ఏమో చేసింది " అన్న చందంగా మారింది ఇక్కడి ఇసుక రీచుల్లోని పరిస్థితి. జిల్లా లోని ఇసుక రాంపుల్లో స్టాక్ యార్డ్ గుత్తేదారులదే ఇష్టా రాజ్యం. వారి కనుసన్నల్లోనే ఇసుక వ్యవహారాలు సాగుతుంటాయి. తెలంగాణ ఖనిజాభి వృద్ధి సంస్థ ( టిజి ఎండిసి ) అధికారులు నిమిత్త మాత్రులే. కాంట్రాక్టర్ల చేతుల్లో కీలు బొమ్మలుగా మారిన ఆ సంస్థ అధికారులు, సిబ్బంది గుత్తేదారులు, వారి కిరాయి మూకలు చేసే దౌర్జన్యాలను, అక్రమ దోపిడీలను చేష్టలుడిగి చూస్తూ ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పోతున్నారు తప్పితే చర్యలు మాత్రం శూన్య మనే చెప్పవచ్చు. ప్రభుత్వ రీచుల్లో ప్రయివేటు వసూళ్లు.... జిల్లాలో ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఆయా రీచుల్లో ప్రయివేటు వ్యక్తుల అక్రమ వసూళ్లు నిరాటంకంగా సాగుతున్నాయి. అక్రమ వసూళ్లను ఆపే నాథుడే లేదంటే అతిశ యోక్తి కాదేమో. ఇసుక రాంపు కార్యకలాపాలన్నీ ఖనిజాభి వృద్ధి సంస్థ అధీనంలో నడవాల్సి ఉంటుంది, కానీ జిల్లా లోని రాంపుల్లో మాత్రం వారిది ప్రేక్షక పాత్రే, ఇక్కడ కార్యాలన్నీ ప్రయివేటు సైన్యమే చక్కబెడుతుంది. ఆ మూకలు చెప్పిందే రూలు, ఆ రూలు జవదాటితే అంతే సంగతులు . వాళ్ళు చెప్పిన రీతిలో ముడుపులు చెల్లించ కుంటే దాడులే. ఉన్నతాధి కారుల మాటలు నేతి బీరకాయలే... ఇసుక రీచుల్లో ఎవ్వరికి డబ్బులు ఇవ్వరాదు, ఇస్తే అది వారి ఉద్యోగానికి ముప్పు, అతని జీవనాదారాన్ని తొలగించినట్టు అంటూ నీతి వాక్యాలను తమ సంస్థ వెబ్ సైట్లలో వల్లె వేయించే అధికారుల మాటలు నేతి బీరకాయ చందంగా మిగిలి పోతున్నాయి అని చెప్పటానికి రీచుల్లో బహిరంగంగా సాగుతున్న అక్రమ వసూళ్లు సాక్షాలుగా నిలుస్తున్నాయి. అక్రమ వసూళ్లను ఎదిరించిన పాపానికి లారీ డ్రైవర్ పై గుత్తేదారు నియమించుకున్న గుండాలు దాడులు చేసిన విషయాన్ని స్థానిక పివో దృష్టికి తీసుకుని వెళ్లిన స్పందించడం సరికదా ఉల్టా డ్రైవర్ నే దబాయించడం చూస్తే, గుత్తేదారుల, అధికారుల " ఫెవికాల్ " బంధం అర్థం చేసుకోవచ్చు. పోలీసుల పైనా ఆరోపణలు ? ఇసుక రీచుల వ్యవహారం పోలీసుల పరిధి కానప్పటికి, దాడుల లాంటి సంఘటనలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే తరుణంలో స్పందించాల్సిన పోలీసులు సరైన రీతిలో స్పందించడం లేదనే అపవాదును మూట కట్టుకుంటున్నారు. ఒక రీచులో అక్కడి వ్యక్తులు తాము అన్నంత డబ్బు ఇవ్వలేదని కొద్ది రోజుల క్రితం ఒక లారీ డ్రైవర్ పైన దాడికి పాల్పడితే సదరు డ్రైవర్ వందకు కాల్ చేయడం తో పాటు స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసినట్టు సమాచారం, అట్టి ఫిర్యాదు పై ఇప్పటికి కేసు నమోదు కానట్టు తెలుస్తోంది.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే అవార్డు అందుకున్న Dr.ముత్తినేని గౌరీ ప్రసాద్..

- ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన గాండ్ల సురేష్.

**మణుగూరు.ఏప్రిల్ 8 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ముత్తినేని గౌరీ ప్రసాద్ గారి విశిష్ట సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నాడు ఉత్తమ సేవల అవార్డు ను అందజేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం నాడు మణుగూరు ఏరియా ఆసుపత్రి నందు డాక్టర్ గౌరీ ప్రసాద్ గారిని సమితిసింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి,ఏజెన్సీలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్ గౌరీ ప్రసాద్ ఎంతోమంది యువ డాక్టర్లకు ఆదర్శమని అన్నారు. వారి సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చి సత్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

## కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ (దిశ) సమావేశం..

- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు మరియు పురోగతి పై సమగ్ర సమీక్ష..
- పాల్గొన్న ఎంపీ లు, ఎమ్మెల్యే లు,అధికారులు.






**మణుగూరు.ఏప్రిల్ 8 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం నాడు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పురోగతిపై సమగ్ర సమీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రాంసహాయం రఘురాం రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో దిశ కమిటీ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పథకాల లబ్ధిని ప్రతి గ్రామానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

**భూపాలపల్లి ఏప్రిల్ 8 ( డిడి 9 వార్త )**

అనారోగ్య సమస్యలతో మరణించిన హోం గార్డు కుటుంబానికి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ బుధవారం నాడు పరామర్శించాటు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మరణించిన హోం గార్డు రంజిత్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబం ఎదుర్కొంటున్న ఈ క్లిష్ట సమయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, మృతుడి కుటుంబానికి పోలీస్ శాఖ తరపున ఆర్థిక సహాయం అందజేశారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

**భూపాలపల్లి ఏప్రిల్ 8( డిడి 9 వార్త )**

జిల్లా పోలీస్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను బుధవారం నాడు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా జిల్లాలో నేర నియంత్రణ, పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహించబడనుందని,టెక్నాలజీ వినియోగంతో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన భద్రత అందించడమే లక్ష్యమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాల మానిటరింగ్ ఈ కేంద్రం ద్వారా నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, వెల్ఫేర్ ఆర్ ఐ సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రెండవసారి మార్కెట్ ఆసిల్ వేలంపాట వాయిదా..!!

**ఏప్రిల్ 08 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ తాటి సరస్వతి అధ్యక్షతన ఎంపీడీవో, ఎంపీఓ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మార్కెట్ పన్ను, బందెల దొడ్డి, జంతు వదశాలలకు వేలంపాట నిర్వహించడం జరిగింది. ఇట్టి వేలం పాటలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఎవరు పాటదారులు పాడకపోవడంతో ఈ నెలలోనే ఇది రెండవసారి పాటను వాయిదా వేయడం జరిగింది. మళ్లీ వేలంపాట ఎప్పుడు అనేది ఉన్నతాధికారుల ఆదేశం మేరకు తెలియజేయడం జరుగుతుందని గ్రామపంచాయతీ సెక్రటరీ కార్తీక్ తెలిపారు.





## షైన్ హై స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**బోనకల్,ఏప్రిల్ 08,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలోని షైన్ హైస్కూల్‌లో కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరెస్పాండంట్ అన్సర్ పాషా హాజరై అకడమిక్ ఇయర్ పూర్తీ చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసి,వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల విద్యార్థులలో విద్యతో పాటు క్రమశిక్షణ,నైతిక విలువలు,సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని అన్సర్ పాషా అభినందించారు .ఈ కార్యక్రమంలో డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్,ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేషన్ దేగల వేలాద్రి,కిండర్ గార్టెన్ ఉపాధ్యాయులు ఉప్పుగంట్ల కమల,మోర్ల ఉమారాణి, షేక్ రుక్సానా,కేసరి స్వప్న,విద్యార్థులు పాల్గొన్నారు.





# నాటుసారా కేంద్రాలపై మెరుపు దాడి

**మలహార్ ఏప్రిల్ 8 ( డిడి 9 వార్త )**

అక్రమ నాటుసారా( గుడుంబా) తయారీపై కొయ్యూరు పోలీసులు మెరుపు దాడి

నిర్వహించారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం కొయ్యూరు పోలీస్‌లు బుధవారం నాడు అక్రమ గుడుంబా తయారీపై ప్రత్యేక దాడులు నిర్వహించారు.

ఈ దాడుల్లో భాగంగా మల్హార్ మండలం కొండంపేట గ్రామానికి చెందిన కొరకాని సమ్మయ్య అక్రమంగా నాటుసారా తయారు చేస్తుండగా పట్టుకుని,అతని వద్ద నుండి 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని, సుమారు 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు.

అదే గ్రామానికి చెందిన చీర్ల రాజేశ్వరి నాటుసారా తయారు చేస్తుండగా పట్టుకుని ఆమె వద్ద నుండి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని,సుమారు 50 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు.

ఈ ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ నాటుసారా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని,

ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కొయ్యూరు ఎస్సై నరేష్ కోరారు.

# స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- **డివైఎఫ్ఐ ములుగు మండల అధ్యక్షుడు చింతరాజు డిమాండ్**

**డి డి 9 వార్త ములుగు టౌన్**

ములుగు మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ తాగునీటి సరఫరా పారిశుధ్యం, వీధి లైట్లు మురికి నీటి సమస్యలు వంటి అనేక స్థానిక సమస్యలు చాలా కాలంగా కొనసాగుతున్నాయని, వీటిని తక్షణమే పరిష్కరించాలని డివైఎఫ్ఐ ములుగు మండల అధ్యక్షుడు చింతరాజు డిమాండ్ చేశారు ఈ రోజు డివైఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ములుగు మండల ఉపాధ్యక్షుడు ఎం.డి ఫరూక్ అధ్యక్షతన



జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ ములుగు మండల అధ్యక్షుడు చింత రాజు మాట్లాడుతూ ములుగు మున్సిపాలిటీ ప్రజలు ప్రాథమిక సౌకర్యాలు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు గుంటలతో నిండి ప్రమాదాలు జరుగుతున్నాయి డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురికి నీరు వీధుల్లో నిలిచి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉంది. మున్సిపల్ అధికారులు ప్రభుత్వం ఈ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు" అని విమర్శించారు ప్రజల ఇబ్బందులను తక్షణం గుర్తించి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విస్తృత ఉద్యమాలు చేపడతామని" ఆయన హెచ్చరించారు ముఖ్యంగా నేషనల్ హైవే ప్రక్కన డ్రైనేజీ ఫుట్పాత్ లపై టీ పాయింట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటల్లు, పెట్టినందున పాదరక్షకులకు అంతరాయం కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే నేషనల్ హైవే పక్కన ఉన్నటువంటి ఫుట్పాత్ డ్రైనేజీ లను పరిశుభ్రంగా ఉంచాలని పాదరక్షకులకు అంతరాయం కలగకుండా చేయాలని ఆయన కోరారు. ఈ విషయంపై ములుగు మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ దృష్టి సారించి వెంటనే సమస్యల పరిష్కారం చేపట్టాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎండి ఫారుక్ బెనర్జీ శివ సూరి నితిన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే పరామర్శ

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 8:**

గోదావరిఖని: యూత్ కాంగ్రెస్ నాయకురాలు పెర్క జ్యోతి తండ్రి పెర్క మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో, వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పోరేటర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా వారు పెర్క జ్యోతి కి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని పరామర్శించారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉన్నారు.

## పటాకుల మహేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఏం పి,గడ్డం వంశీ

**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 8:**

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ జూలపల్లి మండలంలో ఇటీవల పటాకుల మహేష్ తండ్రి మరణించిన విషయం తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎంపీ కుటుంబ సభ్యులకు గాఢ సానుభూతిని తెలియజేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.







# అరుణోదయ సంస్కృతిక సమాఖ్య పెద్దపల్లి జిల్లా 8వ మహాసభ, విజయవంతం

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 8:**

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పెద్దపల్లి జిల్లా 8వ మహాసభలు ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముందు రాష్ట్ర నాయకులు బతుకుల రాజన్న అరుణోదయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ అబేద్నెగో అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్ట గా అరుణోదయ అమరవీరులకు 2 నిమిషాలు మౌనం పాటించి సభను కొనసాగించడం జరిగింది.ఈ సభకు అరుణోదయ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బతుకుల రాజన్న మాట్లాడుతూ, దోపిడి రాజ్యంపై ఎక్కుపెట్టిన గలమై శ్రామిక వర్గాల వెన్నుతట్టే బలమై ఉదయించిన స్వర ప్రభాతమే అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో గర్జించిన ఎంతోమంది అమరులు వారు అందించిన పోరాటస్ఫూర్తితో సామ్రాజ్య విష సంస్కృతిపై అరుణోదయ సంస్కృతిక సమాఖ్య తన ఆట పాటలతో ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేకమైన విధానాలు ప్రజల్లో ఎండగడుతూ ముందు కెళ్తుందన్నారు.ఇదే క్రమంలో అనేకమంది అమర కళాకారులను యాది చేసుకొని గతాన్ని సమీక్షా చేసుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొనుటకు తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభ లను హైదరాబాద్ లో ఏప్రిల్ 10,11 తేదీ లలో జరుపుకుంటుంది అని, ఈ మహాసభ లను జయప్రదం చేయాలనీ కోరినారు.అనంతరం నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు బతుకుల రాజన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ అబేద్నెగో, సహాయ కార్యదర్శిగా కాసర్ల మల్లేష్, కోశాధికారిగా జనగామ బానేష్, సభ్యులుగా బాలకృష్ణ,అనిల్ ,సుధాకర్. ఒకరిని కో ఆప్షన్ మొత్తం తొమ్మిది మందితో కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, పి ఓ డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే జ్యోతి,సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఈ నరేష్, అరుణోదయ జిల్లా నాయకులు కాసర్ల మల్లేష్, జనగామ భామేష్, అనిల్. తదితరులు సభను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.30 మంది కవులు కళాకారులు పాల్గొన్నారు.

# అశ్వాపురం మండల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రాలు అందజేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు..

**మణుగూరు.ఏప్రిల్ 8 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలంలో నెలకొన్న పలు సమస్యలపై మండల నాయకులు,ప్రజాప్రతినిధులు బుధవారం నాడు మణుగూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాయం వెంకటేశ్వర్లు ను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను వివరించి, త్వరితగతిన పరిష్కారం చూపించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్కయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, సర్పంచ్లు సబ్కా పిచ్చయ్య, కుంజా జాను, ఉప సర్పంచ్ హర్షా నాయక్, బూరెడ్డి వెంకటరెడ్డి, గాదె వెంకట రెడ్డి, కందుల లక్ష్మణ్, బిక్కసాని సత్యనారాయణ, అక్కిన శ్రీను, కన్నెబోయిన నాగరాజు, ఎస్.కే. షర్ఫుద్దీన్, తెల్లం వీరభద్రం, రావులపల్లి వెంకటనర్సయ్య, మారం మల్లిఖార్జునరావు, కణితి పద్మ, రావులపల్లి నరసింహారావు, మోత్కురి శుభాకర్, గుడ్ల వెంకన్న, కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సర్వార్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం

- **ఎంసీపీఐ(యూ) పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య.**
- **రామచంద్రపురంలో కమ్యూనిస్టు నేత సర్వార్ స్మారక స్థూపం వద్ద ఘన నివాళులర్పించిన ఎంసీపీఐ(యూ) పార్టీ నేతలు**



**డీ డీ 9 వార్త, ములుగు :**

నిరుపేదల భూ హక్కుల కోసం, పేదరిక నిర్మూలన, సమానత్వం కోసం ఉద్యమించి ప్రాణ త్యాగం చేసిన ఎంసీపీఐ(యూ) నేత కామ్రేడ్ ఎండి. సర్వార్ ఆశయాలతో పాటు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దామని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య అన్నారు, పీడిత ప్రజల అభ్యున్నతికై పోరాడిన ఉద్యమనేత కామ్రేడ్ ఎండి సర్వార్ 39వ వర్ధంతి సందర్భంగా బుధవారం మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద ఎంసీపీఐ(యూ) పార్టీ నేతలు,కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి, జెండా ఎగరవేసి, పూలమాలలతో ఘన నివాళులర్పించారు, అనంతరం కుమారస్వామి, చంద్రయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల, సాయుధ రైతాంగ ప్రజల కోసం త్యాగధనుడు యం.డి. సర్వార్ చేసిన సేవలు మరువలేనివని, పేదరిక నిర్మూలనకు కోసం నిరంతరం ఉద్యమించిన సర్వార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చిరస్మరీనీయులుగా నిలిచారని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఎంసీపీఐ(యూ) సభ్యులు ఎన్ రెడ్డి హంసారెడ్డి, మాస సావిత్రి, కర్రు రాజిరెడ్డి, నీలం రవి, రాస రాజన్న,కొమురయ్య, గ్రామ పెద్దలు దొంతి రాంరెడ్డి, దొంతి ప్రతాప్ రెడ్డి, బేతి రాజిరెడ్డి,సాయిరెడ్డి, వీరారెడ్డి,లక్ష్మారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మేడ్చల్–మల్కాజ్గిరిలో ఘనంగా మల్లన్న స్వామి కల్యాణోత్సవం

- **తోటకూర వజ్రెష్ యాదవ్ నివాసంలో భక్తి శ్రద్ధలతో వేడుకలు**
- **కార్యక్రమంలో పాల్గొన్న తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్**
- **ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పణ**
- **మల్లన్న స్వామి ఆశీస్సులు పొందిన భక్తులు**



**మల్కాజ్ గిరి, ఏప్రిల్ 8,(డిడి9 వార్త ):**

మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ గారి నివాసంలో బుధవారం భక్తి శ్రద్ధలతో మల్లన్న స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎద్దు నాగేష్ యాదవ్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు మల్లన్న స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం అక్కడికి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన భక్తి భావంతో కల్యాణోత్సవాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం

- **ఐఎఫ్టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ ల ప్రతిజ్ఞ**
- **నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన కార్యక్రమాలు**
- **గోదావరిఖని పైలాన్ చౌరస్తాలో నల్లజెండాలతో ఆందోళన**
- **ఏప్రిల్ 8ను 'ప్రతిజ్ఞ దినం'గా పాటించిన ఐఎఫ్టీయూ**




**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 08 (డిడి9 వార్త):**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఐఎఫ్టీయూ నాయకులు స్పష్టం చేశారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) జాతీయ కమిటీ పిలుపు మేరకు ఏప్రిల్ 8ను 'ప్రతిజ్ఞ దినం'గా నిర్వహించారు.

జీడీకే 2ఏ గని వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి లేబర్ కోడ్ల రద్దు వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అదే విధంగా గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద ఐఎఫ్టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ మాట్లాడుతూ... 1929 ఏప్రిల్ 8న బ్రిటిష్ పార్లమెంటులో శహీద్ భగత్ సింగ్, బట్కేశ్వర్ దత్తులు బాంబులు విసిరిన ఘటనను గుర్తు చేశారు. కార్మిక, ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం తీసుకున్న నిర్బంధ చట్టాలకు వ్యతిరేకంగా ఆ చర్య జరిగినదని వివరించారు.

పిడికెడు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కోట్లాది కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్లు రూపొందించారని, కార్మిక వర్గం పోరాడి సాధించిన 29 చట్టాలను రద్దు చేశారని ఆరోపించారు. అలాగే 8 గంటల పని దినాన్ని 12-14 గంటలకు పెంచే అవకాశం లేబర్ కోడ్లలో కల్పించారని విమర్శించారు.

కార్మిక వర్గానికి ప్రమాదకరమైన ఈ లేబర్ కోడ్ల రద్దు కోసం ఐక్యంగా నిరంతరం పోరాడాలని నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శి బి. అశోక్, నాయకులు ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, ఎం. దుర్గయ్య, పి. మొండయ్య, ఎస్. ప్రసాద్, పొగుల శేఖర్, కే. ఎల్లయ్య, ఎం.డి. యూసుఫ్, ఎడ్ల రవికుమార్, బి. రాజనర్స్, దుర్గం పోశం, ఐ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. మొత్తం సుమారు 100 మంది కార్మికులు హాజరయ్యారు.



# పిల్లల ఆరోగ్యానికి అంగన్వాడి సేవలు కీలకం

- **సర్పంచ్ భూక్య సుమలత**

**గోవిందరావుపేట, ఏప్రిల్ 8( డి డి 9 వార్త)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, పౌష్టికాహారం పిల్లలకుఎంతో ఉపయోగకరమని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పసర గ్రామ సర్పంచ్ భూక్య సుమలత సూచించారు. బుధవారం. మండలంలోని పస్రా4 అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ సుమలత ఆధ్వర్యంలో అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ మరియు సహాయక కమిటీ (ఏఎల్ఎంఎస్సి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నపిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను ఉపయోగించుకోవాలని, ముఖ్యంగా బరువు తక్కువగా ఉన్న పిల్లలకు కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని సూచించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి ఏఎల్ఎంఎస్సి కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని ఆమె తెలిపారు. సెక్టార్ సూపర్వైజర్ ఆర్. శారద, అంగన్వాడి టీచర్ పద్మారాణి, ఆశ వర్కర్ శ్యామల, ఆయా రాజ్యం తల్లులు మరియు పిల్లలు పాల్గొన్నారు.



# రామప్ప శిల్పకళ అద్భుతం

- ఎంసిహెచ్ ఆర్ డి శిక్షణ అధికారులు

**డీ డీ 9 వార్త, ములుగు :** రామప్ప శిల్పకళ అద్భుతం అని అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ అన్నారు. బుధవారం మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని సంద ర్శించారు. భారత్ దర్శన్ లో భాగంగా డాక్టర్ మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ రామప్ప ను దర్శించుకోనగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం గురించి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్, ఆర్ ఐ రమేష్, టూరిజం సిబ్బంది, టూరిస్ట్ పోలీసులు బద్రు, శ్రీకాంత్, కోర్స్ డైరెక్టర్ కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్, పోలీస్, రెవెన్యూ, పు రావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.



# పామాయిల్ తోటకు నిప్పు – రైతుకు భారీ నష్టం

- సంఘటన స్థలాన్ని సందర్శించిన బిఆర్ఎస్ నేతలు

**గోవిందరావుపేట, ఏప్రిల్ 8 (డిడి 9 వార్త)** మండలంలోని రాంనగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ కు చెందిన పామాయిల్ తోటకు గుర్తు తెలియని దుండగులు నిప్పం టించిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో తోటలోని మోటార్, డ్రిప్ పైపులు, చిన్న మొక్కలు పూర్తిగా దగ్ధమై రైతుకు భారీ నష్టం వాటిల్లింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మరియు మాజీ రెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డి, మండల అధ్యక్షుడు లకవత్ నరసింహ నాయక్, రైతుబంధు కోఆర్డినేటర్ మాజీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, ములుగు జిల్లా సీనియర్ నాయకుడు జంపయ్య సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు మోహన్ రాథోడ్‌కు జరిగిన నష్టం తీవ్రంగా ఉందని పేర్కొ న్నారు. నిప్పంటించిన దుండ గులను పోలీసులు తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాల ని డిమాండ్ చేశారు. అలాగే బాధిత రైతుకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందేలా అధికారుల ద్వారా వెంటనే సర్వే నిర్వహించాలని కోరారు. బీఆ ర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందని, మోహన్ రాథోడ్ ధైర్యంగా ఉండాలని నేతలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహేష్ నాయక్, ఎన్. రవి కిరణ్, దుంపలగూడెం సర్పంచ్ సీతారాం నాయక్, ఊట్ల పృథ్వి రాజ్, అమర్ సింగ్, సూరినేని రవి, చందు, మౌనికతో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్మీర సమ్మయ్య, బొల్లం శివ, శేఖర్, లింగారెడ్డి, మేకల శేఖర్, ప్రశాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కాలనీలో సిఎంఆర్ఎఫ్ సాయం పంపిణీ

- బాధితుడికి రూ.23,000 అందజేత
- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు కార్పొరేటర్ నిర్మలాదేవి తిరుపతి చేతుల మీదుగా చెక్కు అందజేత
- పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 08 (డిడి9 వార్త):** రామగుండం నియోజకవర్గంలోని కేసీఆర్ కాలనీలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు రాగుల ఆదర్శ్ అనే వ్యక్తికి రూ.23,000 చెక్కును 48వ డివిజన్ కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మలాదేవి తిరుపతి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొ రేటర్ నిర్మలాదేవి తిరుపతి మా ట్లాడుతూ..., ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఆర్థికంగా ఆదుకునేందు కు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందిస్తోందని తెలిపారు. అవసర మైన వారికి సమయానికి సాయం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసు కుని వెంటనే స్పందించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు. సాయం అం దుకున్న రాగుల ఆదర్శ్, తన కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయుక్తమని తెలిపారు. ఈ సహాయం అందించిన ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, కార్పొరేట ర్ నిర్మలాదేవితిరుపతి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక మంలో స్థానిక నాయకులు, కార్యక ర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజంగా పేదలకు అండగా నిలుస్తున్నాయని స్థానికు లు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆర్జీ-3 లో అధికారుల ఆగడాలు

- కార్మిక కుటుంబాలపై వేధింపులు
- బీజేపీ నాయకుడు శ్రీనివాస్ ఆగ్రహం
- క్వార్టర్స్‌లో నివసించే కుటుంబాలకు కరెంట్, నీళ్లు కట్ చేస్తున్నారన్న ఆరోపణ
- పీనల్ రెంట్ పేరుతో కార్మికులపై భారం
- సమస్యలు పరిష్కరించకపోతే జీఎం కార్యాలయం ముట్టడిస్తాం

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 08 (డిడి9 వార్త):** సింగరేణి ఆర్జీ3 ప్రాంతంలో అధికారుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, కార్మిక కు టుంబాలను అనవసరంగా ఇబ్బం దులకు గురి చేస్తున్నారని బీజేపీ నాయకుడు, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మెలుమూరి శ్రీనివాస్ ఆరోపించారు. సెంటనరీ కాలనీలో మీడియాతో మాట్లాడుతూ... కార్మికుల క్వార్ట ర్స్‌లో వారి పిల్లలు, అల్లుళ్లు ఉంటే వారిని "ప్రైవేటు వ్యక్తులు" అంటూ కరెంట్, నీటి సరఫరా నిలిపివేస్తు న్నారని, పెనల్ రెంట్ విధిస్తున్నా రని మండిపడ్డారు. ఇది ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు.



సింగరేణి కంపెనీ 11 డివిజన్ల లో ఎక్కడా లేని విధానాన్ని ఆర్జీ3లో అమలు చేయడం ఆశ్చర్యకరమని, అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవ హరిస్తున్నారని విమర్శించారు. కార్మిక కుటుంబాలు ఇబ్బం దులు పడుతున్నప్పటికీ గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం నాయకులు స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. ఆర్జీ 3లో తాగునీటి శుభ్రత, కార్మిక సంక్షేమం వంటి ముఖ్య సమస్యల ను పక్కనబెట్టి, అధికారుల దృష్టి కార్మికులను ఇబ్బందులకు గురి చే యడంపైనే ఉందని ఆరోపించారు. వందల సంఖ్యలో క్వార్టర్స్ ఖాళీగా, శిథిలావస్థలో ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోవడం లేదన్నారు. ఎం డాకాలంలో, పిల్లల విద్యను కూడా పరిగణలోకి తీసుకోకుండా కుటుం బాలను వేధిస్తున్నారని, జి.ఎం, పర్స నల్ మరియు ఎస్టేట్ అధికారుల తీరు మారకపోతే భారతీయ జనతా పార్టీ తరఫున జి.ఎం కార్యాలయా న్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా... దర్దేపల్లిలో స్వపరిపాలన దినోత్సవం

**పాలకుర్తి ఏప్రిల్ 08 (డి డి 9 వార్త)** పాలకుర్తి నియోజకవర్గంలో దర్దేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఈరోజు స్వపరిపాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపా ధ్యాయులుగా మారి తరగతుల్లో పాఠాలు బోధించడం విశేషంగా నిలిచింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమా న్ని విజయవంతం చేశారు ఈ కా ర్యక్రమంలో వరుణ్ తేజ్ DEOగా, అక్షిత్ MEOగా, సహర్షిణి HMగా బాధ్యతలు నిర్వహించారు. కార్య క్రమంలో పాల్గొన్న చిన్నారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవగిరి సూర్యప్రకాశ్ అభినందిం చారు ఈ కార్యక్రమానికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. కె. వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరై, ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెం కటనర్సయ్య, నాగజ్యోతి పాల్గొన్నా రు స్వపరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందుతాయని ఉపాధ్యాయులు తెలిపారు





## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు వినతి పత్రాన్ని అందజేసిన సర్పంచ్ & ఉప సర్పంచ్ లు

- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాయం..
- సమితిసింగారం గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ.

**మణుగూరు.ఏప్రిల్ 8 (డి డి 9వార్త)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటే శ్వర్లు గారిని మర్యాదపూర్వకంగా కలిసి, సమితి సింగారం గ్రామపం చాయతీ పరిధిలో గల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఏర్పాటు చేయబోవు సంత (అంగడి) గురించి వివరించడం జరి గింది. ఈ యొక్క సంత కి సింగరేణి సంస్థ యాజమాన్యం ద్వారా మట్టి మరియు ఇతర సౌకర్యాలను కల్పిం చాలని కోరుతు వినతి పత్రాన్ని అందజేయడమైనది. ఈ సందర్భం గా స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ.. సంత ఏర్పాటు ను అభినందించ దంతో పాటు సమితి సింగారం గ్రామపంచాయతీ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలను అం దిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో సమితి సింగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ గణేష్ రెడ్డి, పాతూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# గోదావరిఖనిలో 50 పడకల క్రిటికల్ కేర్ ఆసుపత్రి ప్రారంభం

- ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
- రాష్ట్ర ప్రభుత్వ వైద్య రంగంలో మరో ముందడుగు
- అత్యవసర చికిత్సలకు కీలకంగా మారనున్న నూతన ఆసుపత్రి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభోత్సవం

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 08 (డిడి9 వార్త):**

రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మించింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..., ప్రజలకు నాణ్యమైన మరియు అత్యాధునిక వైద్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఆ దిశగా ఈ క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణం ఒక కీలక అడుగు అని పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడంలో క్రిటికల్ కేర్ సదుపాయాలు ఎంతో కీలకమని, గోదావరిఖని మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఇప్పటివరకు ఉన్న వైద్య సమస్యలకు ఈ ఆసుపత్రి సమర్థవంతమైన పరిష్కారంగా మారుతుందని ఆయన అన్నారు.

ప్రత్యేక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులు మరియు సిబ్బంది ద్వారా రోగులకు వేగవంతమైన, మెరుగైన చికిత్స అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డి ఎం హెచ్ ఓ), గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ జిజిహెచ్ సూపరిండెంట్, వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ పరిశీలన

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో ఎలక్ట్రికల్ మరియు ఫర్నిచర్ ను గౌరవనీయులు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ సాంక్షన్ ఇవ్వగా ములుగు మున్సిపల్ కమిషనర్ రమేష్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు జన్ను రవి మాదిగ ములుగు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టవాడ తిరుపతి భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకులు నదునూరిరమేష్ అలవాల రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరిగంటి అనిల్ మాదారపు రాజు ఎమ్మార్పీఎస్ టీజీ జిల్లా నాయకులు గడ్డం భద్రయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు లాదెల అశోక్ మాదిగ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కనకం దేవదాస్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ను పరిశీలించి నారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కి ముందు వర్క్ కంప్లీట్ చేస్తానని హామీ ఇచ్చినారు.

# రోడ్లపై వడ్లు ఆరబెట్టొద్దు... ప్రాణాలకు ముప్పు

- ఎస్సై తాజుద్దీన్





**గోవిందరావుపేట, ఏప్రిల్ 8 (డిడి9 వార్త)**

మండలంలోని రైతులకు పస్రా ఎస్ఐ తాజుద్దీన్ ముఖ్య విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత కోతల సీజన్‌లో కొంతమంది రైతులు వడ్లను రోడ్లపై ఆరపెట్టడం.ఇది అత్యంత ప్రమాదకర చర్య అని ఎస్సై తెలిపారు. ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ రోడ్లపై వడ్లు ఆరబెట్టడం వల్ల వాహనాలు జారి ప్రమాదాలు జరిగే అవకాశముందని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు ప్రాణహాని ముప్పు ఎక్కువగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. రాత్రి సమయంలో ఈ ప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

అదేవిధంగా, అంబులెన్స్ వంటి అత్యవసర సేవలకు కూడా ఇది ఆటంకం కలిగిస్తుందని, ప్రజల ప్రాణాల రక్షణ దృష్ట్యా రోడ్లు ప్రయాణానికి మాత్రమే వినియోగించాలని సూచించారు. రైతులు తమ వడ్లను రోడ్లపై కాకుండా, తమ పొలాలలో లేదా సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే ఆరబెట్టాలని కోరారు. నియమాలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తాజుద్దీన్ స్పష్టం చేశారు.



# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం..

- ప్రభుత్వ ఆసుపత్రులే భద్రం.
- వైద్య సేవలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు..
- ములుగు జిల్లా సూపర్డెంట్ డాక్టర్ పాలకుర్తి జగదీశ్వర్..

**ఏప్రిల్ 08 డిడి9 వార్త వెంకటాపురం.**

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని సామాజిక వైద్యశాల వెంకటాపురంలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలపై మరియు సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా సూపర్ డెంట్ డాక్టర్ పాలకుర్తి జగదీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు గర్భాదరణ మొదటి దశ నుంచే సరైన పౌష్టికాహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్యుల సూచనలు తప్పకుండా పాటించడం ద్వారా తల్లి శిశువు ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. కాన్పుల కోసం ప్రైవేట్ వైద్యశాలకు వెళ్తే ఆర్థికంగా నష్టపోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వనరులు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం చట్టపరంగా నిషేధమని, అటువంటి చర్యలుకు పాల్పడితే చట్టారీత్యా శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. తదనంతరం వైద్యశాల సిబ్బందితో సమావేశం నిర్వహించి వైద్య సేవలు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్. మారోజు సురేష్ కుమార్, డా. ప్రసాద్, డా. ప్రదీప్, శివాజీ, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 41వ డివిజన్ రేషన్ షాప్‌లో భారీ కుంభకోణం

- బియ్యం తక్కువ తూకం పై గూడెపు రణధీర్ ఆరోపణలు
- ఒకే కార్డుకు వేర్వేరు షాపుల్లో తేడా తూకం
- ప్రతి కుటుంబానికి 4 కిలోల వరకు నష్టం జరిగిందన్న ఆరోపణ
- వేల క్వింటాళ్ల బియ్యం ఎక్కడికి వెళ్తుందో చెప్పాలని డిమాండ్

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 08 (డిడి9 వార్త):**

రామగుండం నియోజకవర్గంలోని 41వ డివిజన్ రేషన్ షాప్‌లో భారీ కుంభకోణం జరుగుతోందని గూడెపు రణధీర్ ఆరోపించారు. రేషన్ బియ్యం తూకంలో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

ఒకే రేషన్ కార్డు కింద ఒక షాప్‌లో 72 కిలోల బియ్యం రాగా, మరో పక్కా షాప్‌లో అదే కార్డుకు 68 కిలోలే రావడం గమనించామని తెలిపారు. దీనిపై ప్రశ్నించగా, "కంప్యూటర్ కాంటా అలాగే వస్తుంది" అంటూ షాప్ నిర్వాహకులు నిర్లక్ష్యపు సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారని ఆరోపించారు.

ఒక్కో కుటుంబానికి సుమారు 4 కిలోల వరకు బియ్యం తక్కువగా ఇస్తున్నారని, దాదాపు 3000 మంది లబ్ధిదారులు రేషన్ తీసుకుంటున్న నేపథ్యంలో ఇది భారీ స్థాయిలో అవకతవకలకు దారితీస్తోందని అన్నారు.

ప్రతి కుటుంబానికి తక్కువగా ఇస్తున్న బియ్యం మొత్తంగా చూసుకుంటే వేల క్వింటాళ్ల బియ్యం ఎక్కడికి వెళ్తోందో అధికారులు వెల్లడించాలని గూడెపు రణధీర్ డిమాండ్ చేశారు.

ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇలాంటి కుంభకోణాలు ఇతర ప్రాంతాల్లో కూడా జరుగుతున్నాయనే అనుమానం వ్యక్తం చేస్తూ, పేద ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.







## గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ భద్రం జన్మదిన వేడుకలు...

- **ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో వేడుకలు..**
- **అనాధలకు పండ్లు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేసిన యూనియన్ సభ్యులు..**

**ఖమ్మం:ఏప్రిల్ 08 (డిడి 9 వార్త)**

ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆఫీస్ దగ్గర ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ భద్రం జన్మదిన సందర్భంగా ఘనంగా కేక్ కటింగ్ చేయటం జరిగినది భద్రం గారు జన్మదిన సందర్భంగా కొంతమంది అనాధలకు పండ్లు బిర్యానీ ప్యాకెట్లు ఇవ్వటం జరిగినది ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న సభ్యులు గౌరవ సలహాదారులు నరేంద్ర మరో సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ వైస్ ప్రెసిడెంట్ పాషా ట్రెజరర్ సైదులు సెక్రటరీ జానీ ట్రెజరర్ టు రామ్మూర్తి జాయింట్ సెక్రెటరీ నరసింహారావు మరో జాయింట్ సెక్రెటరీ హనుమంతు ఈసీ మెంబర్ అంజి వెంకటేశు ఫయాజ్ వడ్ల కొండ శీను శ్రీకాంత్ దిలీపు మొదలైన వారుపాల్గొనడం జరిగినది

## నేడు మండలంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన

**బోనకల్,ఏప్రిల్ 08,(డీడీ9 వార్త):**



నేడు మండలంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పలు కార్యమాల్లో పాల్గొన్ననున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గా రావు తెలిపారు.. ముందుగా 4గంటలకు రైతు వేదిక వద్దకు చేరుకోనున్నారు,తదుపరి 4: 30గంటలకి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రైతు వేదిక వద్ద సైకిల్ ను పంపిణి చేయనున్నారు..

అనంతరం మండలంలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించనున్నారు.

కావున మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ సర్పంచ్ లు,మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి ఏప్రిల్ 08 (డిడి 9 వార్త)**

పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన జనగామ జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్కుమార్ వివాహ వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారుఈ సందర్భంగా నూతన వధూవరులకు అక్షింతలు వేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జిల్లా,మండల గ్రామ స్థాయి నాయకులు, యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు





## ఆహ్లాదకరంగా మారనున్న కర్రెగుట్టలు,,,!!

- **వాచ్ టవర్ నిర్మాణం పనులుజరుగుతున్నవి,,,**
- **రోడ్డుసౌకర్యం ఉంది,పర్యాటక కుల సందర్శనకు,,,**
- **పక్కనె బోగత జలపాతం చూడ తగిన ప్రదేశం,,,**
- **రాష్ట అటవీశాఖ పిసిసి ఎఫ్ ఒ సువర్ణ వెల్లడి,,,**
- **డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ ఆద్వర్యంలో సందర్శన**

**ఏటూరునాగారం క్రైం డిడి 9వార్త ఏప్రిల్ 08**

తెలంగాణా చత్తీష్ సరిహద్దు సరిహద్దు అటవీ ప్రాంతమైన కర్రెగుట్టల ఏరీయాను ఆహ్లాదకరంగా చేసెందుకు ఆటవీశాఖ చర్యలు చేపడుతున్నారు,, ఈప్రాంతంలొ ఎత్తైనగుట్టలు,, కొండలు,,వాగులు సెలయెరులు,,ఉన్నాయి కర్రెగుట్టల ప్రాంతాన్ని రాష్ట డి జి తొ పాటు ఆటవీశాఖ పి సి సి ఎఫ్ ఒ సువర్ణ సందర్సించారు ఆ ఏరియను పరశీలించారు. ఎంతొ అంద్భుతంగాఉంది,ఈగుట్టల ప్రాంతంలొ ఎంతొ అనువైన ప్రదేశాలు మనుషులు ఎల్లకాలం నివశించె విధంగా ఉన్నాయి అందువల్లనేమావొయిస్టులు చాలాఏండ్లుగాషల్టర్ జోన్ గాఎంచుకున్నారు.అందుకే కర్రెగుట్టలను వదిలిపెట్టలేక పోయారు, ఇప్పుడు వదిలి బయటకు వచ్చారు, ఈప్రాంతం అంతా ఎంతొప్రయెజనకారిగ ఉంటుంది,,ఇక్కడికి వచ్చెందుకు రవాణామార్గంగా రోడ్డుని ర్మించితె బాగుంటుంది అభివృద్ధి చేసెందుకు దోహద పడుతాయి దేశ,,విదేశాలకు చెందిన పర్యాటకులు ఈఅడవులను వాగులను ఆహ్లాద కరమైనలోయలను చూసెందు కు వస్తుంటారు ఓక రోజంతా చెట్లకింద విశ్రాంతిగా ఉంటె ఔషదగుణాలు కలిగిన చెట్ల నుంచి వచ్చెగాలిని పీల్చుతె మనిషులు ఆయుషు మరొక 10 ఏండ్లు పెరుగుతుంది సైంటిస్టులు చేసినపరీశోదనల్లొ వెల్లడయింది అందుకే దేశాల లొ ఉండేలా చెట్లగాలికోసం దేశ,విదేశాలు పొరుగు రాష్టాలనుంచి ములుగుజిల్లాకు వస్తుంటారు వాగుల్లొ స్నానం లు చేసి తెచ్చిన వంటకాలను వండుకుని బోజనాలుచేసి కాసెపు నిద్రపోతారు మరుస టిరోజు మరొక ఏరియా ఈవిదంగా మూడు ,,రెండు రోజులు ఉండితిరిగి దేశాలకు వెల్తు

***అభివృద్ధిచేసెందుకు అనువుగా ఉంది,,,!!**

తెలంగాణా చత్తీష్గడ్ సరిహద్దుల్లొని కర్రెగుట్టలు మహర్దకలగనుందా అంటె అవునని చెప్పాల్సిందె,, 40 ఏండ్లుగా మావొయిస్టు నక్సల్స్ చెరలో ఉన్న ఈ అద్భుతమైన గుట్టలను అణసివేసినట్లుంది ఇక్కడ జీవించె గొత్తెకోయల తెలివితేటలు రాకుండా బయట ప్రపంచానికి పోకుండా చేసినట్లుంది తాగునీరు లేదు వాగు నీటినె తాగేది,,వెంకటాపురం,, చర్ల లొ జరిగేవారంతపు అంగడి)కి కాలినడకన వెల్లి నిత్యవసర సరుకులను తెచ్చుకుందిరు ఈవిదంగా గొత్తెక,యలు,, ఆదివాసుల దైనందిక జీవనం నడుస్తుంది,,అభివృద్ధి చేసెందకు అనువుగాఉందనేది ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తుంది,, ఆ ఇద్దరు రాష్ట భాస్కర లు ఏజెన్సీ ప్రజలకు,,

అక్కడి ప్రజలకు భరోసా అభయం ఇచ్చారు ఏమి జరుగుతుందొ వేచి చూడాల్సిందె అనేది తెలుస్తుంది,అందరివలెనె చూసితులు దులుపుకునెనా? మాటనిలబెట్టుకుంటారా



తెలియాల్సి ఉంది,, అందరి కళ్లు కర్రెగుట్టవైపె చూస్తున్నవి

**ప్రజలకుసౌకర్యం,,అటవీకి ఆహ్లాదం,,!!**

కర్రెగుట్టల్లొ దుర్బరంగాజీవిస్తు న్న ఆదివాసీలకు సౌకర్యం,,, అటవీలొ ఆహ్లాదం కల్పిస్తున్నామనెసువర్ణావకాశ ము లభించనున్నది ఏమిజరు గుతుందొఏమొకాని ఆ మెడం ఇచ్చిన బంగారుఅవకాశం కలిగె ఇక్కడి ఆదివాసి గూడెంలు ఎంతటి అదృష్టవంతుడు అంటున్నారు ఇప్పటికె రెండు పనులు మొదలైనాయని మంగళ వారం కర్రెగుట్టలను సందర్సించిన సందర్బంగా మీడియ ప్రతినిధులకు తెలిపారు హామి నిలబెట్టుకునేనా

## రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి అవార్డు లు

- **అవార్డుల పంట పండించిన వైద్య సేవలు ఒకే జిల్లాకు పలు పురస్కారాలు.**
- **ఆరోగ్యశ్రీ,టి-హబ్ సేవల్లో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అగ్రస్థానం...**

**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 9:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం చేత 4 అవార్డులు రావడంతో పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా మిత్రులకు సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు

తదుపరి ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు..

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...

తెలంగాణ వైద్య ఆరోగ్య రంగంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి అరుదైన మైలురాయిని చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే పురస్కారాల్లో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి అత్యధిక అవార్డులను సొంతం చేసుకొని రాష్ట్రంలోనే ఉత్తమ ఆసుపత్రిగా నిలిచింది.

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక అవార్డు లు పొందిన ఘనత పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి కి దక్కింది. జిల్లా ఆసుపత్రికి 4 అవార్డు లు రావడం గమనార్హం.బెస్ట్ సూపరిండెంటంట్ కేటగిరిలో "జిల్లా ఆసుపత్రి సూపరిండెంటంట్ డాక్టర్ శ్రీధర్" ఆరోగ్యశ్రీ కేసులలోరాష్ట్రంలోప్రథమ స్థాయిలో నిలిచినందుకు మరో అవార్డు, టీ హబ్ ద్వారా అత్యధిక రక్త పరీక్షలు చేసినందుకు గాను మరో అవార్డు సొంతం కావడంతో ఈ అవార్డులను జిల్లా ఆసుపత్రి సూపరిండెంటంట్ డాక్టర్ కొండా శ్రీధర్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డామోదర రాజనరసింహ చేతుల మీదుగా మంగళవారం అందుకోవడం జరిగింది అలాగే రేడియా లజీడిపార్ట్మెంట్ తరపున



ఎక్కువ స్కానింగ్స్ చేసినందుకు డాక్టర్ సంధ్యా రాణి అవార్డు అందుకోనున్నారు. జిల్లా ఆసుపత్రికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు దక్కడం పట్ల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ,సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణా రావు. పెద్దపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో సంవత్సర కాలంలో ప్రజలకు అందించిన సేవలు మొత్తం ఓ పి 3 లక్షలు కగా ఇన్ పేషంట్లు 24 వేల మందికీ వైద్య సేవలు అందించడం జరిగింది అందులో ఆర్తో పెడిక్ సర్జరీలు 780 , జనరల్ సర్జరీలు 1020,కంటి విభాగము సర్జరీలు 2520,చెవి, ముక్కు & గొంతు సర్జరీలు 360, డెంటల్ సర్జరీలు 4800,మొత్తం డెలివరీలు 2400,ఫిజియోథెరఫి 9600,ల్యాబ్ పరీక్షలు 3,60,000, అల్ట్రా సౌండ్ స్కాన్లు 25200,ఇ సి జి 9600,2 డి ఎకో 3060, X రే 24,000,టిఫ్ఫ స్కానింగ్ 1800,ఆరోగ్య శ్రీ సేవలు 3000 మరియు సూపర్ స్పెషాలిటీ సేవలు ఆర్తో స్కోపిక్ 4,ల్యాప్రో స్కోపిక్ గాల్ బ్లాడర్ / అప్పెండిక్స్ శస్త్రచికిత్సలు 40,యూరాలజీ శస్త్ర చికిత్సలు 6,రూట్ కెనాల్ చికిత్సలు 130,నవజాత శిశువుల ఫెలోషిప్ 50,కళ్లకు లేజర్ చికిత్స 200,డయాలిసిస్ సేవలు 5400 మరియు ఇప్పటి వరకు 800 మందికి పైగా పుట్టిన పిల్లలకు నవ జాతి శిశు కేంద్రం ద్వార చికిత్స అందించాము అని తెలిపారు.

# ఎన్టీపీసీలో శ్రమ దోపిడి

- 4 లేబర్ కోడ్లు రద్దు చేయకుంటే ఉద్యమం ఉధృతం: ఏఐటీయూసీ హెచ్చరిక
- కాంట్రాక్ట్ కార్మికులకు ₹26,000 కనీస వేతనం అమలు చేయాలి
- రామగుండం ఏరియా 9వ మహాసభలో కీలక తీర్మానాలు
- ఐక్య పోరాటాలకు కార్మికులకు పిలుపు




**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 08 (డిడి9 వార్త):**
ఎన్టీపీసీ ప్రాంతంలో కాంట్రాక్ట్ కార్మికులపై శ్రమ దోపిడి రోజురోజుకూ పెరుగుతోందని, వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయక పోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు.

రామగుండం ఏరియా క్యాజువల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) 9వ మహాసభ ఎఫ్‌సీఐ రోడ్‌లోని కృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఎం. శంకర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడిన నాయకులు కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కోరారు.

కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను కాపాడుకోవాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమని, రాబోయే రోజుల్లో ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

మహాసభలో రామగుండం ఏరియా కాంట్రాక్ట్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గౌరవ అధ్యక్షుడు: కడారి సునీల్

వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు: ఎం. శంకర్

అధ్యక్షుడు: రెడ్డపాక లక్ష్మణ్

ప్రధాన కార్యదర్శి: నాంసాని శంకర్

తో పాటు 35 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో ఏఐటీయూసీ రామగుండం నగర అధ్యక్షుడు అబ్దుల్ కరీం, జిల్లా నాయకులు పెరిక రాయమల్లు, సత్యనారాయణ, నారాయణ, అర్జున్, మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అక్రమంగా కూల్చివేతలకు అడ్డాగా రామగుండం

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే ప్రజలు తిరగబడతారు...
- ప్రజలకు అండగా బిఆర్ఎస్ నిలుస్తుంది..
- గుర్తుతెలియని వ్యక్తులచే కూల్చివేతలు చేస్తే తరిమికొట్టండి..
- చోద్యం చూస్తున్న పోలీసులు, అధికారులు తగిన మూల్యం చెల్లించుకుంటారు: హరీష్ రెడ్డి హెచ్చరిక..!
- నెంబర్ ప్లేట్ లేని జెసిబిలను తగలబెట్టండి.. ప్రజలకు అండగా నిలుస్తాం..



**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 9:**
బాధితుల పక్షాన న్యాయబద్ధంగా పోరాడుతాం... రాజ్ ఠాకూర్ అన్యాయాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం: బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి

గత రెండు రోజుల క్రితం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సామాన్య కుటుంబం జీవనోపాధికై తమ దగ్గర ఉన్న ఆస్తిపాస్తులు అమ్ముకొని వ్యాపారం చేసుకుంటుంటే అక్రమ కట్టడాలని మున్సిపల్ అధికారులు సింగరేణి స్థలమని సింగరేణి అధికారులు చలో కూల్చేయండి నేను చూసుకుంటా అని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అర్ధరాత్రి దొంగల్లా పోలీసులను అడ్డు పెట్టుకొని కూల్చివేతలు చేస్తే.. సహించేది లేదని, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్నాం న్యాయస్థానంలోనే తేల్చుకుంటామని ఎదురు నిలిచిన అభాగ్యురాలు కుటుంబానికి మేమున్నామని అండగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో నెంబర్ ప్లేట్లు లేని బుల్డోజర్ వ్యవస్థతో రేవంత్ రెడ్డి పేదల ఇండ్లు కూలుస్తున్నారని రామగుండంలో రాజ్ ఠాకూర్ అక్రమ చట్టం పేరుతో పోలీసులను అడ్డుపెట్టుకొని అర్ధరాత్రి దొంగల్లా నెంబర్ ప్లేట్లు లేని జెసిబి లతో పేద మధ్యతరగతి చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ.. వారి సముదాయాలను కూల్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి విలువలు లేకుండా ఒకపక్క రామగుండం నగరం అభివృద్ధి అంటూ కూల్చివేతలకు శ్రీకారం చుట్టి వేలాది మందిని బజారున పడేశాడని, అన్ని విధాలుగా న్యాయ చట్టబద్ధంగా ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించుకున్న వ్యాపార సముదాయాన్ని కూల్చడానికి మీరు ఎవరని ప్రశ్నించారు. న్యాయ వ్యవస్థను కూడా కించపరిచే విధంగా చేస్తున్న మీ చర్యలను ప్రజాక్షేత్రంలో మీరు చేస్తున్న అరాచకాలను ఎండా కడతామని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తులు నెంబర్ ప్లేట్ లేని జెసిబి వాహనాలతో ఎక్కడైనా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కూల్చివేతలకు దిగితే వారిని తరిమి కొట్టండి జెసిబిలను తగలబెట్టండి మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ న్యాయబద్ధంగా పోరాడేందుకు నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఇకనైనా అన్యాయాన్ని ఎదిరిస్తూ అక్రమాలను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పోలీసులు చట్టబద్ధంగా ప్రజలకు రక్షణ కల్పించాల్సింది పోయి గుర్తు తెలియని వ్యక్తులకు కాపలా కాయడమేంటని ప్రజా పౌరులుగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నడుచుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉందని అలాంటిది తమ కార్యకర్తలపై అమానుషంగా వ్యవహరిస్తూ చేయి చేసుకోవడం ఫోన్ లాక్కోవడం భారత న్యాయ శిక్షాస్మృతి ప్రకారం సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. నగరాన్ని అద్భుతంగా సుందరీకరిస్తాం వ్యాపార అభివృద్ధికి కృషి చేస్తామని ప్రగల్భాలు పలికే ఎమ్మెల్యే ఈ ప్రాంత వ్యాపారుల సముదాయాలు కూల్చి.. ఇతర ప్రదేశాలకు వెళ్లేలా చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఒకపక్క ఈ ప్రాంతం తీవ్ర కాలుష్య కూరల్లో చిక్కుకుందని అందులో నుండి బయటపడేందుకు ఈ ప్రాంతంలో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేసి ప్రజలను రక్షించాల్సిన నాయకులు మరింత కాలుష్యం కోరల్లో చిక్కుకునేలా బొగ్గు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎండగడతామని ప్రజలతో కలిసి కాలుష్య కోరల్లో చిక్కుకునే బొగ్గు ఆధారిత పరిశ్రమలు రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో రాబోతుందని అప్పుడు కొంతమంది అరాచక పాలనకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హెచ్చరించారు. బాధితుల పక్షాన ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ఉంటామని ప్రజలు కలిసి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీమ్ భాను, బొబ్బిలి సతీష్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, అల్లీగణేష్, నడిపెల్లి సాయి, పోయిల రవి, కడమండ శ్రీహరి, కొండా సురేష్, జీనత్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుడే, కర్షకుడు అయిన వేళ ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ...

- రాజే రైతు గా మారిన వ్యవసాయ నిపుణుడు మన ఎమ్మెల్యే...
- అసెంబ్లీలో తనదైన శైలిలో మైమరిపించి వాగ్దాటి, గానం, క్రీడ రంగంలో తమదైన శైలిలో ఆకర్షించే గుణవంతుడు అయిన.



**అశ్వరావుపేట:ఏప్రిల్ 08 (డిడి 9 వార్త)**
సామాన్య ప్రజలు విస్తుగొలిపి విధంగా ఆదినారాయణ చేస్తున్న ప్రజా సేవలు అధికారిక కార్యక్రమాలు అలాగే వ్యవసాయం అంటే మక్కువ అన్ని మిళితమై ఒక పూత పూసిన విగ్రహ నిపుణుడు మన జారే ఆదినారాయణ తన వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనులు సొంతగా తాను చూసుకుంటూ పనులు చేసుకుంటున్న మన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎమ్మెల్యే అనే దర్పణం లేకుండా తనకు దొరికిన కొంత సమయాన్ని వ్యవసాయం పై ఉన్న మక్కువతో వ్యవసాయ పనులలో పాల్గొని తనకు వ్యవసాయంపై ఉన్న మక్కువను చాటుకున్న ఎమ్మెల్యే జారె ఇలాంటి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మన అశ్వరావుపేట నియోజకవర్గం నుండి మనకు లభించడం అశ్వరావుపేట నియోజకవర్గం ప్రజల అదృష్టం

## ట్రాక్టర్-ఆర్టిసి బస్ ఢీ ట్రాక్టరు వ్యక్తి మృతి

**మధిర,ఏప్రిల్ 08,(డీడీ9 వార్త):**
మండల పరిధిలోని మాటూరు క్రాస్ రోడ్ బోర్డర్ వద్ద ఆర్టీసీ బస్సు ట్రాక్టర్లను ఢీకొన్న ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ మాటూరుపేట గ్రామానికి చెందిన శీలం శంకర్ రెడ్డి అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చోటు చేసుకుంది, శంకర్ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు



సమాచారం,పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు, ఘటన పై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరం

**బోనకల్,ఏప్రిల్ 08,(డీడీ9 వార్త):**
మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంగళవారం ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదల వైద్యానికి ఎంతగానో సహాయ పడుతుందన్నారు.దీన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉసికల సురేష్,గొడుగు క్రిష్ణ, పిట్టల నాగేశ్వరరావు,డేగల వేలాద్రి,ఉసికల రమేశ్,పంది రామారావు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు కంచేటి వెంకటేశ్వర్లు, పులగం హనుమంతరావు,ఆళ్ల మురళి,గొర్రె ముచ్చు ఆనందరావు,పిట్టల సురేష్,పిట్టల నరేష్,ఉసికల జేవి రత్నం ,కొరివి సురేష్,చిన్నబోయిన అప్పారావు,పులగం వెంకటకృష్ణ,పంది లక్ష్మణ్,పంది వీరబాబు,పిట్టల నవీన్,గండమాల రమేష్,కుక్కలా అనిల్,వేల్పుల శ్రీను,యండ్రాతి నరసింహారావు,బండి కొరివిర్,గంగాధరి వెంకన్న, మోదుగు జయరాజ్ పాల్గొన్నారు.